# భారత్-మయన్మార్ సంయుక్త సంప్రదింపుల కమిషన్ మొదటి సమావేశము

జులై 14, 2015

భారత్-మయన్మార్ సంయుక్త సంప్రదింపుల కమిషన్ మొదటి సమావేశము (JCC) భారత విదేశాంగ మంత్రి మరియు మయన్మార్ విదేశాంగ మంత్రి సహాధ్యక్షతలో జులై 16, 2015 న న్యూ ఢిల్లీ లో జరగనుంది. మయన్మార్ విదేశాంగ మంత్రి HE U వున్న మౌంగ్ ల్విన్ ఈ సమావేశము కొరకు ఓ ఉన్నతస్థాయి డెలిగేషన్ తో రానున్నారు.

జనవరి 2003 లో మయన్మార్ విదేశాంగ మంత్రి భారత్ పర్యటన లో భారత విదేశాంగ శాఖ మరియు మయన్మార్ విదేశాంగ శాఖ ల మధ్య సంతకమైన సంప్రదింపుల నిర్వహణ నియమాల అనుసారం ఈ JCC ఏర్పాటు చేయబడింది.

ఈ మొదటి JCC సమావేశం అనేక రంగాలలో ద్వైపాక్షిక కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తుంది, మరియు ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత వృద్ధి చేసే కీలక రంగాలను గుర్తించి వాటి అమలుకు సూచనలిస్తుంది. పరస్పర ఆసక్తి కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలు పంచుకోవటానికి కూడా ఈ సమావేశము అవకాశమిస్తుంది.

భారత్ లో వుండగా, మయన్మార్ విదేశాంగ మంత్రి గౌరవనీయులైన భారత ప్రధాన మంత్రి ని వెళ్ళి కలుస్తారు. ఆయన న్యూ ఢిల్లీ లోని ఫారిన్ సర్విస్ ఇనిస్టిట్యూట్ ను సందర్శిస్తారు. తన డెలిగేషన్ తో పాటు ఆయన ఇంకా చారిత్రాత్మక నగరం జైపూర్ ను కూడా సందర్శిస్తారు.

న్యూ ఢిల్లీ
జులై 15, 2015